# అఖండ భారత దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



దేశాన్ని అస్థిర పరిచేందుకు విదేశీ నిధులు అందుకుంటున్న మతతత్వ, కూహనశక్తులు టెర్రరిస్టులు,నక్సలైట్లు, మతమార్పిడి గాళ్ల పట్ల దేశభక్తులు అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం చేస్తే కుహనశక్తులు మతతత్వ శక్తులు దేశాన్ని ముక్కలుగా చేయాలని చూస్తున్నారని వారి చర్యలను అడ్డుకట్ట వేయడానికి కెంద్రప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చర్యలు చేపట్టిందని ఆ చర్యలను ఆపాలని దేశాన్ని విచ్చిం చేసే శక్తులు సామాజిక మద్యంలో యువతని రెచ్చగొడుతు న్నారని, అందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి తన పని తాను చేసుక పోతున్నదని దానికి మన మందరం బాసటగా ఉండాలని పాలమూరు జిల్లా సంఘ చాలకులు మాననీయ శ్రీ వసంతం సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న శతాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని సత్య సాయిబాబా మందిరంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను,విజయదశమి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.





గురువారం 2 అక్టోబర్ 2025

పేజీలు : 10


# జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ.



ఎనమనబెట్ల గ్రామం నందు ఆర్.ఎం.పి డాక్టర్ గా చలామణి అవుతున్న వినోద్ హాస్పిటల్ ను జిల్లా వైద్య అధికారి ఆకస్మాక తనిఖీ చేశారు. అనంతరం వినోద్ నడుపుతున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారులు తాళం వేయడం జరిగినది, దానికి గల కారణాలు అతను ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వచ్చిన ఫిర్యాదుల మేరకు తనకి నిర్వహించగా పేషంట్ లకు అధిక మోతాదుల సూ ది మందులు ఇవ్వడం మాత్రలు ఇవ్వడం గ్రామాలలో అతనికి సంబంధించిన వ్యక్తుల ద్వారా ప్రజలను తే ప్పించుకోవడం అదేవిధంగా తాను ఇచ్చిన మందులకు నయం





# శోభయామానంగా గజ వాహనంపై శ్రీనివాసుడి ఊరేగింపు

**-భక్తుల గోవింద నామస్మరణలతో మారుమోగిన పట్టణ పురవీధులు**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ పట్టణంలో వెలిసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి 60వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం రోజు స్వామివారు పెళ్లి కుమారుడై గజ వాహనంపై ఊరేగారు. ఉదయం అర్చకులు వంశీ జోషి, కౌశిక్ చారి స్వామి వారికి సుప్రభాతం పంచామృతాభిషేకం, తులసి అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. సాయంత్రం మరియ ధర్మకర్త శ్యాంసుందర్ జోషి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి దేవాలయం నుండి గజవాహనంపై సన్నాయి మేళం, భక్తుల గోవింద నామస్మరణలతో మహిళల కోలాటం మధ్య పట్టణ పురవీధుల గుండా శ్రీనివాసుడు పెళ్లి కుమారుడై శోభాయమానంగా ఊరేగారు. దారి పొడవునా భక్తులు స్వామివారి గజవాహనసేవ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం నుండి మెయిన్ రోడ్డు, ఆజాద్ నగర్ ,శివాజీ నగర్ మీదుగా బ్రాహ్మణవాడ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం వరకు దాదాపు రెండు గంటలకు పైగా స్వామివారి గజవాహన శోభాయాత్ర శోభాయమానంగా సాగింది. గజ వాహనం ఊరేగింపు సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన భక్తులు గోవింద నామస్మరణల మధ్య స్వామివారి వాహన సేవ కొనసాగింది. పెళ్లి కుమారుడు గా గజవాహనంపై ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. భక్తుల స్వామి వారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి.వి.చారి , కరణం గోవిందరావు , వాదిరాజు , హన్మేష్ చారి , గోపాల చారి , కృష్ణ చారి , వంశీ కృష్ణ జోషి, విద్యాసాగర్, నరేంద్ర చారి , రాఘవేంద్రరావు, సురేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి సంఘం అధ్యక్షుడు పి.రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు

**చిన్నంబావి, మండలం అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)** కొల్లాపూర్ తాలూకా వాల్మీకి సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్ జన్మదినం సందర్భంగా మంగళవారం విశేషంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్‌లోని విశ్వశాంతి హెల్పర్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి, సేవా కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభించారు. తరువాత సోమశిలలో మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. రాజ్ కుమార్ ఆరోగ్యం, ఆయుష్షు కలగాలని, అష్ట ఐశ్వర్యాలు కలుగాలని, అనుకున్న లక్ష్యాలను ఎలాంటి ఆటంకం లేకుండా చేరుకోవాలని పాల్గొన్నవారు ఆకాంక్షించారు. ఈ వేడుకలలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, మండల వాల్మీకి సంఘం



అధ్యక్షుడు ఉమేష్ నాయుడు, కృష్ణమా నాయుడు, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు కురుమయ్య నాయుడు, టీచర్ వెంకటేశు, జ్యోతి గౌడు, రామన్ గౌడు, మరాఠీ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం సుధాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ.

**పర్మిషన్ లేకుండా ప్రజల ప్రాణాలతో చలగాటం.**

**ప్రజల దగ్గర నుండి వచ్చిన ఫిర్యాదులకు అధికారులు తనకి.**

**కొల్లాపూర్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి.** ఎనమనబెట్ల గ్రామం నందు ఆర్.ఎం.పి డాక్టర్ గా చలామణి అవుతున్న వినోద్ హాస్పిటల్ ను జిల్లా వైద్య అధికారి ఆకస్మాక తనిఖీ చేశారు. అనంతరం వినోద్ నడుపుతున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారులు తాళం వేయడం జరిగినది, దానికి గల కారణాలు అతను ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వచ్చిన ఫిర్యాదుల మేరకు తనకి నిర్వహించగా పేషంట్ లకు అధిక మోతాదుల సూ ది మందులు ఇవ్వడం మాత్రలు ఇవ్వడం గ్రామాలలో అతనికి సంబంధించిన వ్యక్తుల ద్వారా ప్రజలను తే ప్పించుకోవడం అదేవిధంగా తాను ఇచ్చిన మందులకు నయం కాకపోతే ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిని సంప్రదించవలసిందిగా పేషెంట్లకు చెప్పేవారు, అనారోగ్య పీడితులుకు ద్వారా అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి ఇతనికి కొంత డబ్బులు అందే విధంగా ఏర్పాటు చేసుకోవడం



అదేవిధంగా కొల్లాపూర్ లోని ఒక ప్రైవేటు ల్యాబ్ కు పేషంట్లను పంపి పరీక్షల ద్వారా పేషంట్లను భయభ్రాంతులకు గురిచేసి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజల నుంచి మీడియా ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు. అతనికి సంబంధించిన ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి శ్రీ డాక్టర్ రవి నాయక్ మరియు జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ రాజగోపాల్ ఆచారి సబ్ యూనిట్ అధికారి కిషోర్ హాస్పిటల్ ను సిజ్ చేయడం జరిగినది.

# వైభవంగా దుర్గా మాత ప్రత్యేక పూజలు

**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్చేంజ్ పక్కనగల రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్1 మరియు 2 లలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా 10 రోజు అమ్మ వారి ప్రత్యేక అలంకరణ తో వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణాల మధ్య వైభవంగ పూజలు నిర్వహించారు. శ్రీ మహిషాసుర మర్ధిని దుర్గా దేవి గా కాలనీ మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు. పూజారి



శ్రీనివాస్ శర్మ, అయ్యప్ప దేవాలయం పూజారి గవ్వమటం విజయ్ కుమార్ శాస్త్రిలు వేదమంత్రాలమధ్య కాలనీ రోడ్ నెంబర్1, 2 లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1లో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు మహిళలచే సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ మరియు కాలనీ వాసులచే అన్న ప్రసాద పంపిణీ చేశారు. గురువారం దసరా సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు దుర్గామాత మంటపాల వద్ద శమీ పూజ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. శమీ పూజలో కుటుంబ సభ్యులతో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాధిక, సాయి తేజ, నాగమణి, రేనమ్మ, రామేశ్వరి, అలివేల, సువర్ణ, యాదమ్మ, ఇందిరమ్మ, యశోద , కవిత, మాలిని, కందికొండ గీత, వెంకటమ్మ, ఎల్. వేణు గౌడ్, ఉదయ్ కిరణ్, శ్రీనివాసులు, చిన్నయ్య, నారాయణ, బాలస్వామి, కురుమయ్య, రమేష్, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ మహిషాసురమర్ధిని దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**మల్దకల్ అక్టోబర్ 01(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా నవరాత్రి ఉత్సవాలు 10వ, రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో బుధవారం అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్ధినిగా అలంకరించి ఆలయ అర్చకులు శ్రావణ్ విశేష పూజలు, అభిషేకాలు, నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గోదుమపాయసం నివేదన, మంగళ హారతులు చేశారు. మధ్యాహ్నం పద్మశాలి కులభాంధవులకు అన్నదానం చేశారు. సాయంత్రం దేవాలయంలో పద్మశాలి మహిళామణులు సామూహిక కుంకుమార్చన భక్తీశ్రద్ధలతో పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు దామ నరేష్, పద్మశాలి కులభాంధవులు, మహిళలు,పిల్లలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆగ్రో రైతు సేవా కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్



**యూరియా పంపిణీ పరిశీలన**

**మహబూబ్ నగర్ అక్టోబర్ 01 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** చిన్నచింతకుంట మండల కేంద్రం లో ఆగ్రో రైతు సేవా కేంద్రం-2 ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం తనిఖీ చేశారు. యూరియా, ఎరువుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. పంపిణీ సక్రమంగా జరుగుతుందా అని తెలుసుకున్నారు. రైతులకు యూరియా ఇబ్బంది లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ఆగ్రో రైతు సేవా కేంద్రం ద్వారా యూరియా, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు కచ్చితంగా రైతులకు రసీదులు ఇవ్వాలని స్పష్టం చేశారు. యూరియా కొరత లేదని ఎప్పటికప్పుడు కొరత లేకుండా రైతులకు ఆగ్రోస్ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి, తదితరులు ఉన్నారు

## ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నేటి పర్యటన వివరాలు



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** నేడు (అక్టోబర్ 02) ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గోననున్నారు. ఉదయం 08.00 గంటలకు గాంధీ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని గాంధీ పార్క్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తారు, ఉ: 10.00 గంటలకు నాగర్ కర్నూల్ మండలం పెద్దాపూర్ గ్రామంలో నూతనంగా మంజూరైన రైతు సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తారు, సాయంత్రం 05.30 గంటలకు జిల్లా కేంద్రంలోని ట్యాంక్ పై జరిగే షమీ పూజ మరియు దసరా ఉత్సవంలో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సిబ్బంది తెలిపారు.

# భరతమాత సేవలో శత వసంతాల ఆరెస్సెస్

మండికారి బాలాజీ వీ

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 1( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అనైక్యతతో అల్లాడిపోతూ అంటరానితనమనే జాడ్యంలో కూరుకుపోతూ దాస్యశృంఖలాలలో బ్రతుకులీడుస్తూ జీవచ్ఛంలా పడివున్న మన సమాజాన్ని తట్టిలేపిన కేశవ బలిరామ్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంస్థకు ఊపిరిపోసారు పందొమ్మిది వందల ఇరవై ఐదు సంవత్సరాన విజయదశమి రోజున పురుడోసుకున్న ఆరెస్సెస్ ఇరు సంధ్యల వేళలో మైదానమనే కార్యక్షేత్రంలో కార్యకర్తలను స్వయం సేవకులుగా తీర్చి ఆటలాడుతూ పాట పాడుతూ కులరహిత సమాజ నిర్మాణం కోసం హిందువులలో ఐక్యత కోసం మన సంస్కృతి సాంప్రదాయ రక్షణ కోసం పరాయి మూకల పారద్రోలడం కోసం జాతీయభావాలను పెంపొందించడం కోసం భారతీయ విలువలు విశ్వానికి చాటడం కోసం నాగపూరును కేంద్రంగా ఏర్పాటు చేసుకుని సంఘశాఖలో హైందవ చైతన్య శంఖం పూరించింది నమస్తే సదా వత్సలే మాతృభూమి యని ప్రార్థనాగీత మాలాపన చేసింది పిడికెడు మందితో ఏర్పాటయిన ఆరెస్సెస్ కాషాయ జెండానే గురువుగా స్వీకరించి ఈ మట్టి తల్లిని మాతృమూర్తిగా భావించి అనతి కాలంలోనే దేశమంతటా విస్తరించింది శాఖోపశాఖలుగా ఏర్పాటయినది భారత రెండవ సైన్యంగా నిలబడ్డది డాక్టర్ హెడ్గేవార్ వారసుడిగా నిలబడ్డ రెండవ సర్ సంఘ చాలక్ సదాశివ మాధవరావు గోల్వాల్కర్ చేతిలో సంఘ మరింతగా రాటు దేలింది మహాత్మాగాంధీ హత్యానిందను తట్టుకొని కడిగిన ముత్యమోలే కాషాయ కిరణమయి చైనాతో యుద్ధ సమయంలో రణక్షేత్రాన దూకి జవాన్లకు తన్ మన్ ధన రక్తదాన సహాయం చేసి ప్రధాని నెహ్రూచే సెహభాష్ అనిపించుకొని ఢిల్లీ పరేడ్ లో అధికారికంగా ఘనవేశ్ తో కవాతు చేసింది భారత్ మాతాకీ జై అని నినదించింది దివిసీమ ఉప్పెన అయినైనా గానీరైలు





మరియు జలప్రళయాలైనా భూకంపాలొచ్చినా రణ క్షేత్రమైనాగానీ ఆపద్భాంధవులలా స్వయం సేవకులు ఖాకీ నిక్కరు చేతిలో కర్రతో వస్తారు సంపూర్ణ సహాయ సహకార మందిస్తారు హిందూ సంఘటన ద్వార సమాజాన్ని ఉద్ధరించి సంఘ శాఖలో వ్యక్తి నిర్మాణం గావించి చెల్లా చెదురైన హిందూ సమాజాన్ని ఒక్కటిచేసి విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ భారతీయ మజ్దూర్ సంఘ్ భారతీయ కిసాన్ సంఘ్ అఖిల భారతీయ విద్యార్థిపరిషత్ అనేకానేక సంస్థలతో సంఘ్ పరివారుగా ఏర్పాటై కోట్లాదిమంది స్వయంసేవకులతో అలరారుతోన్నది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంఘశాఖలో ఉత్తేజితులైన దేశభక్తులెందరో నేను నాదనే స్వార్థాన్ని పాతరేసి హైందవ రాష్ట్ర స్థాపనే లక్ష్యంగ చేసుకొని దేశంకోసం తమ ప్రాణాలను అర్పించిన త్యాగధనులను వీరులను స్మరియిస్తూ గుండెలనిండా దేశభక్తిని నింపుకొని దేశంకోసం జీవిస్తాం దేశంకోసం మరణిస్తాం అని సంకల్పం తీసుకొని అఖండ భారతం భారతం వైపు కదలాలని తల్లి భారతి నుదుట సింధూరం దిద్దాలని కాంక్షిద్దాం ఆరెస్సెస్ బాటలో పయనిద్దాం.. భారత మాతాకీ జై

# ముఖ్యమంత్రి యనుమల రేవంత్ రెడ్డి జటప్రోల్ బహిరంగ సభలో శ్రీశైలం నిర్వాసితులకు ఇచ్చిన మాట నెరవేరేనా.

**-98 జీవో బాధితులు ఎదురుచూపులు.**

-విజయదశమి లోపు ఉద్యోగాల సమస్య పరిష్కారం అవుతుందేమోనన్న నమ్మకంతో ప్రజలు ఎదురుచూశారు.




**చిన్నంబావి, మండలం అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** 1980 సంవత్సరంలో శ్రీశైలం డ్యాం నిర్మాణం కారణంగా మూడు తాలూకాల్లోని (అల్లంపూరు, వనపర్తి, కొల్లాపూర్) 67 గ్రామాల ప్రజలు తమ సర్వస్వాన్ని కోల్పోయిన సంగతి తెలిసిందే. భూములు, ఇళ్లు, జీవనాధారం అన్నీ పోగొట్టుకున్న నిర్వాసితులకు ఆ సమయంలో ప్రభుత్వం ఇంటికో ఒక ఉద్యోగం, అదనంగా రూ. 25 లక్షల నష్టపరిహారం అందిస్తామని ప్రజా ప్రతినిధులు పునరావృతంగా హామీలు ఇచ్చినా, నేటికీ ఆ హామీలు నెరవేరలేదు. నాలుగు దశాబ్దాలుగా వివిధ ప్రభుత్వాలు మారిన నిర్వాసితుల సమస్య పరిష్కారం కాని దశలోనే నిలిచిపోయింది. కలెక్టర్ కార్యాలయాల చుట్టూ, మంత్రుల ముందు, ఎమ్మెల్యేల వద్ద, అధికారుల దఫ్తర్లలో వినతులు పెట్టుకుంటూ నిర్వాసితులు నిరంతరం న్యాయం కోరుతూ వస్తున్నారు. కానీ 'తప్పక ఇస్తాం' అన్న మాటలు మాత్రమే విని, నిజమైన ఉపాధి అవకాశాలు, నష్టపరిహారం మాత్రం అందక నిరాశలో మగ్గుతున్నారు. ఇలాంటి తరుణంలో, కొల్లాపూర్ నియోజకవర్గంలోని జటప్రోల్ గ్రామంలో ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి బహిరంగ సభలో పాల్గొన్నారు. సభలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు శ్రీశైలం నిర్వాసితుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, "మీ సమస్యలు న్యాయమైనవే. ఉద్యోగాల విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఉమ్మడి మహబూబ్ నగర్ ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజ నరసింహ మరియు ఎంపీ మల్లు రవికి బాధ్యత అప్పగించాను" అని ప్రకటించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ మాటతో నిర్వాసితుల హృదయాల్లో కొత్త ఆశలు మెదిలాయి. విజయదశమి లోపు ఉద్యోగాల సమస్య పరిష్కారం అవుతుందేమోనన్న నమ్మకంతో ప్రజలు ఎదురుచూశారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో నిర్వాసితులలో మళ్లీ నిరాశ వాతావరణం నెలకొంది. ప్రస్తుతం 67 గ్రామాల నిర్వాసితులంతా కొల్లాపూర్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుపై పూర్తి విశ్వాసం ఉంచి ఉన్నారు. తమ భూములు అత్యధికంగా కోల్పోయిన వనపర్తి, అల్లంపూరు, కొల్లాపూర్ తాలూకాల ప్రజలు, ఇప్పుడు అయినా న్యాయం జరుగుతుందన్న ఆశతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సార్ పై , మంత్రివర్యులపై నమ్మకం ఉంచి ఉన్నారు. "45 సంవత్సరాలుగా మేము ఎదురుచూస్తున్నాం. ఈ సారి అయినా మా ఉద్యోగాలు, మాకు వస్తుందని మేము విశ్వసిస్తున్నాం" అని నిర్వాసితులు కన్నీటి కళ్లతో చెబుతున్నారు.

## విశ్వశాంతి హెల్పర్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు బ్రెడ్ పండ్లు పంపిణీ.

ఘనంగా జన్మదిన వేడుకలు.

తాలూకా వాల్మీకి సంఘం అధ్యక్షులు రాజకుమార్.



**కొల్లాపూర్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి.** తాలూకా వాల్మీకి సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్ జన్మదిన సందర్భంగా కొల్లాపూర్ లోని విశ్వశాంతి హెల్పర్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు. అనంతరం జన్మదిన వేడుకలు సోమశిల లో మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు . అష్ట ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో. భగవంతున్ని వేడుకున్నారు అధ్యక్షులు రాజకుమారి అనుకున్న లక్ష్యాన్ని గమ్యం చేరే వైపు ఆ భగవంతుడు నడిపించాలని అనుకున్నా ఎలాంటి ఆటంకం లేకుండా చేరుకోవాలని ముక్కోటి దేవతలను కోరుకుంటూ మిత్ర బృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు ఉమేష్ నాయుడు, కృష్ణమా నాయుడు, రాం చందర్ కొల్లాపూర్ మండల అధ్యక్షుడు కురుమయ్య నాయుడు, టీచర్ వెంకటేశు, జ్యోతి గౌడు, రామన్ గౌడు, మరాఠీ సుధాకర్. గూడెం సుధాకర్ నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు.

మాజీ సర్పంచ్ మేకల నాగరాజు.



**కొల్లాపూర్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండలం ఎన్మనబెట్ల గ్రామంలో లాల్ బహదూర్ యువజన సంఘం ఆధ్వర్యంలో. దుర్గామాత అమ్మవారిని ఏర్పాటు చేసిన సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. అమ్మవారు కొల్లాపూర్ పట్టణ ప్రజలకు అందరికీ పాడిపంటలతో సంతోషంగా ఉండాలి అని మండల ప్రజలను ఆశీర్వదించు తల్లి అని వేడుకున్నారు. ఎన్మనబెట్ల గ్రామ మాజీ సర్పంచ్ మేకల నాగరాజు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అమ్మ వారి ఆశిస్సులతో గ్రామం అభివృద్ధి చెంది, ప్రతి ఇంటా సుఖశాంతులు నిండాలని ఆకాంక్షించారు. అలాగే తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహిస్తూ, భక్తులకు అన్న ప్రసాదాలను అందజేస్తున్న లాల్ బహదూర్ యువజన సంఘం కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం లాల్ బహదూర్ యువజన కమిటీ సభ్యులకు. వారికి తోచినంత చందా అందజేసారు. కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ పాశం నాగరాజు, గ్రామ పెద్దలు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అఖండ భారత దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం





దేశాన్ని అస్థిరపరిచే శక్తులపై అప్రమత్తంగా ఉండాలి

ముఖ్య వక్త పాలమూరు జిల్లా సంఘ

చాలకులు మాననీయ శ్రీ వసంతం వెంకటేశ్వర్లు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):** దేశాన్ని అస్థిర పరిచేందుకు విదేశీ నిధులు అందుకుంటున్న మతతత్వ, కూహనశక్తులు టెర్రరిస్టులు,నక్సలైట్లు, మతమార్పిడి గాళ్ల పట్ల దేశభక్తులు అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం చేస్తే కుహనశక్తులు మతతత్వ శక్తులు దేశాన్ని ముక్కలుగా చేయాలని చూస్తున్నారని వారి చర్యలను అడ్డుకట్ట వేయడానికి కెంద్రప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చర్యలు చేపట్టిందని ఆ చర్యలను ఆపాలని దేశాన్ని విచ్ఛిం చేసే శక్తులు సామాజిక మద్యంలో యువతని రెచ్చగొడుతు న్నారని, అందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి తన పని తాను చేసుక పోతున్నదని దానికి మన మందరం బాసటగా ఉండాలని పాలమూరు జిల్లా సంఘ చాలకులు మాననీయ శ్రీ వసంతం సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న శతాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని సత్య సాయిబాబా మందిరంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను,విజయదశమి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నేరడగం శ్రీ సిద్ధలింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వామి ముఖ్యవక్తగా పాలమూరు జిల్లా సంఘ చాలకులు మాననీయ శ్రీ వసంతం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ 100 సం.ల క్రితం ప్రారంభించిన ఆర్ ఎస్ ఎస్ దేశవ్యాప్తంగా వ్యక్తి నిర్మాణమే లక్యంగా పనిచేస్తూ ఎంతో మంది యువకులను దేశ భక్తులుగా తయారు చేసిందన్నారు. 100 సంవత్సరాల ప్రయాణంలో ఆర్ ఎస్ ఎస్ ఎన్నో ఒడిదుడుకులు, నిషేధాలను ఎదుర్కొన్నదన్నారు. దేశంలో ఎక్కడ ఏదైనా ప్రకృతి విపత్తులు సంభవించినా ఆర్ ఎస్ ఎస్ స్వయం సేవకులు నిస్వార్థంగా సేవలు అందిస్తారని ఆయన అన్నారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. దేశాభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధివినాయక ప్రాపర్టీ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ గవినోళ్ళ బలరాం రెడ్డి,డాక్టర్ గరిడి అనిల్ కుమార్,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కొండయ్య, శంకర్లో రవికుమార్,కర్నే స్వామి, బలరాం రెడ్డి, కావాలి వెంకటేష్, తిరుపతి శ్రీనివాస్ స్వయం సేవకులు పాల్గొన్నారు.

# పాలెం వెంకన్న దేవాలయంలో దుర్గామాత ప్రత్యేక పూజలు



**నాగర్ కర్నూల్ (టౌన్) : 02 అక్టోబర్ ప్రజా జ్యోతి** బిజినెపల్లి మండల పరిధిలోని పాలెం శ్రీ అలర్మేల్ మంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం దుర్గా అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్ధిని గా అలంకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు రవి రామానుజ చార్యులు, జయంతు, వంశీకృష్ణ చార్యుల ఆధ్వర్యంలో గణపతి, నవగ్రహ, దుర్గా హెూమం, పూర్ణహుతి శ్రీ సూక్తం ఆధారంగా వేదమంత్రోచరణల మధ్య నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో పద్మావతి మాతృమండలి సభ్యులు, రాజేశ్వరి, వాణీ బాయ్, రజిత, మంజుల, పద్మ, లక్ష్మీ దేవమ్మ, కవిత, ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు ఆనంద్, వినయ్,ఆనంద్ సింగ్, కార్తీక్ కుమార్, సన్నీ, నర్సింహా, శశిధర్, శ్రీనివాస్ నీలాధర్, నాగిరెడ్డి, శేఖర్ శ్రీను మురళి, ఆర్చిత్ సాయి, అక్షయ్ సాయి, కృష్ణ తేజ,లక్ష్మణ్, కృష్ణతేజ, మనించంద్ర, భక్తులు పాల్గొన్నారు.

## ఎల్ ఈ డి స్క్రీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ ను బుధవారం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో ప్రజలకు అవసరమైన సమాచారం, అవగాహన కలిగించే అంశాలు,ప్రభుత్వ పథకాలు మరియు ప్రజా ఉపయోగకరమైన సందేశాలు ఈ స్క్రీన్ ద్వారా నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లు లేక పూరి గుడిసెలో జీవనం కొనసాగిస్తున్న. బి రాములమ్మ భర్త మాదన్న.

ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు ఎక్కడ.



**కొల్లాపూర్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి.** చుక్కాయిపల్లి రెండో వార్డులో ఇల్లు లేక పూరి గుడిసెలో జీవనం కొనసాగిస్తున్న రాములమ్మ భర్త బద్దుల మాదన్న. కుటుంబము ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు సాంక్షన్ లేదని పలుసార్లు మంత్రి జూపల్లి కృష్ణారావుకు మొరపెట్టుకున్నామని అని మాట్లాడారు, నాకు ఇల్లు ఇవ్వద్దు అని కొందరు గ్రామం నుంచి మంత్రి జూపల్లి కృష్ణారావుకు మొరపెట్టుకున్నాం. అందువలన నాకు ఇంద్రమ్మ ఇల్లు రాకపోవడం. రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన ప్రజా పాలన మొట్టమొదటి విడతలో ఇద్దరమ్మా ఇల్లు నిరుపేదలైన వారికి పూరి గుడిసెలో జీవిస్తున్న వారికి ఇస్తామని ముఖ్యమంత్రి తనుసారులు చెప్పారు. నేను నా భార్య ఊరు గుడిసెలోనే జీవిస్తున్నాం ఈ విషయము గ్రామం మొత్తానికి తెలుసు అయినా నాకు ఇందిరమ్మ ఇల్లు లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము మంత్రి జూపల్లి కృష్ణారావు మా స్థితిగతులను చూసి మాకు ఇంద్రమ్మ ఇల్లు సాంక్షన్ చేసి మమ్ములను ఆదుకుంటారని రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నాం.

## నేడు చికెన్,మటన్ మాంసాహార విక్రయాలకు నిషేధం

పురపాలక కమీషనర్ నాగిరెడ్డి



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 01ప్రజా జ్యోతి** ప్రతి సంవత్సరం మాదిరిగానే గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ జయంతి సందర్భంగా నేడు చికెన్, మటన్ మాంసాహారాల విక్రయాలను నిషేదిస్తున్నట్లు పురపాలక కమీషనర్ నాగిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిషేధం అమలు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని విక్రయదారులను తప్పవని హెచ్చరించారు.

# ఘనంగా కొనసాగుతున్న నవరాత్రులు

మహిషాసుర మర్దిని దేవిగా

వాసవి మాత అలంకరణ



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ పట్టణం లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సాయి బాలాజీ సిండికేట్ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి భక్తులకు మహిషాసుర మర్దిని రూపంలో మాత దర్శనమిచ్చారు. ఉత్సవ విగ్రహానికి పలువురు దంపతులు అభిషేకాలు, గణపతి సుబ్రహ్మణ్యం హెూమాలు పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు నీరాజనం తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున ప్రజలు నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని అన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.